## ప్రవేశ నిబంధనలు :

**M.A. ఆంగ్ల సాహిత్యం కోర్సులో ప్రవేశం కోరు విద్యార్థినీ, విద్యార్థులు ఈ క్రింది అంశాలను గమనించవలెను.**

1. 50% మార్కులతో గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి ఏదైనా డిగ్రీలో ఉత్తీర్ణులై వుండాలి.
2. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంచే నిర్వహించబడు **AKNU** ప్రవేశ పరీక్షలో అర్హత సాధించాలి
3. **AKNU** ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థులు తప్పనిసరిగా కౌన్సిలింగ్‌కు హాజరు కావలెను.
4. కౌన్సిలింగ్ ద్వారా ప్రవేశం పొంది అర్హులైన ఎస్.సి., ఎస్.టి. బి.సి., ఓ .బి.సి. విద్యార్థినీ, విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్‌మెంట్ వర్తిస్తుంది.

**మరిన్ని వివరములకు సంప్రదించండి**

**ఆఫీసు ఫోన్ : 08812 - 232137, 226986**
**సెల్ : 93468 18889, 93944 18889**
**99666 23153, 91820 96269**




**Post Graduate Courses**
**SIR C.R.REDDY COLLEGE**
**ELURU - 534 007 AP.**
**Thrice Accredited at level 'A' by NAAC, Bangalore**
**e-mail: sircrrpgcourses@gmail.com**

## పి.జి. డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇంగ్లీష్ (M.A. ENGLISH)

## పిజి కోర్సులు

# సర్ సి.ఆర్.రెడ్డి కళాశాల, ఏలూరు.

### ఆదికవి నన్నయ యూనివర్శిటీకి (AKNU) అనుబంధ సంస్థ

ఈ జీవ మనుగడలో అద్భుతమైన అంతు చిక్కని అందమేదైన ఉందంటే అది మన సాహిత్యము. ఈ భూ-ప్రపంచములో మనమందరమూ కూడా ఆ ఆహ్లాదకరమైన అందాన్ని ఆస్వాదించే వారముగా ఉన్నాము. సాహిత్యం అంటేనే జీవితాన్ని ప్రతిబింభించేది, సాహిత్యం మానవుడిని ప్రకృతికి మరియు సమాజానికి దగ్గరగా ఉంచుతుంది.

ఆంగ్ల సాహిత్యము భిన్నమైన రంగులు కలిగినటువంటి అద్భుతమైన వస్త్రము వంటిది. ఆ రంగులు చూస్తే మనకు ప్రపంచములో ఉన్నటువంటి భిన్న సంస్కృతులు, సాంప్రదాయాలను మరియు వారి ఆలోచనా విధానాన్ని తెలియజేస్తుంది. సాహిత్యము మనకు భావాలతో పాటు, ఆలోచనా విధానాన్ని జీవితము మీద మరియు ప్రతి ఒక్కరి సంస్కృతి మీద సరైన అవగాహనను కలుగజేస్తుంది. ఆంగ్ల విభాగము యొక్క విలువలు మరియు ఉపయోగాలు విద్యార్థులందరూ పొందుకోవాలనే ఉద్దేశ్యముతో సర్ సి.ఆర్.రెడ్డి కళాశాల నిర్వాహకులు ఆంగ్ల విభాగమును 2008 వ సంవత్సరములో ప్రారంభించటం జరిగింది. ఆంగ్ల విభాగము 2008 సంవత్సరమునుండి జూన్ 2015 వరకు ఆంధ్ర విశ్వవిద్యాలయమునకు అనుబంధ సంస్థగా వుంటూ, జూన్ 2016 నుండి ఇప్పటివరకు కూడా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయమునకు అనుబంధ సంస్థగా రూపొందింది.

పశ్చిమగోదావరి జిల్లా మరియు పరిసర ప్రాంతవాసులకు ఉన్నత విద్యావకాశాలను అందుబాటులోకి తేవాలనే సదుద్దేశ్యంతో దాతలు, పురప్రముఖులు, సంఘ సేవకులు, మరియు విద్యావేత్తల ఉమ్మడి కృషితో జూలై, 4,1945 వ సంవత్సరంలో సర్ సి.ఆర్.రెడ్డి కళాశాల ఆవిర్భవించింది. ఆంధ్ర విశ్వవిద్యాలయం తొలి ఉపాధ్యక్షులు, విద్యావేత్త, సర్ కట్టమంచి రామలింగారెడ్డి గారి అమృత హస్తాలతో వారి పేరున కళాశాల ప్రారంభించబడింది. అనతికాలంలోనే అనేక కోర్సులు ఈ కళాశాలలో ప్రారంభించబడ్డాయి. సర్ సి.ఆర్.రెడ్డి కళాశాలలో ఉన్న సౌకర్యాలను మరియు సిబ్బంది సామర్థ్యాన్ని పరిగణించి యూనివర్శిటీ గ్రాంట్ల సంఘం **(UGC)** "స్వయంప్రతిపత్తి హోదా" **(AUTONOMOUS)** ను కల్పించింది. అదేవిధంగా ఈ కళాశాల, **'NAAC'** బెంగళూరువారి నుండి 3 సార్లు **'A'** గ్రేడ్ కళాశాలగా గుర్తింపు పొందింది.

విద్యాభివృద్ధి పట్ల యాజమాన్యానికి ఉన్న ఆసక్తి కారణంగా అనేక కాలేజీలు కాలానుగుణంగా ప్రారంభించబడ్డాయి. సర్ సి.ఆర్.రెడ్డి ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, బి.ఇడి., ఫార్మశీ, మహిళా కళాశాల, పబ్లిక్ స్కూల్ వంటి సంస్థల స్థాపన ద్వారా విద్యార్థి లోకానికి చక్కటి విద్యావకాశాలను అందుబాటులోకి తేవటం జరిగింది. ప్రస్తుత పాలకవర్గ అధ్యక్షులు శ్రీ కొమ్మారెడ్డి రాంబాబుగారు, కార్యదర్శి శ్రీ ఎన్.వి.కె.దుర్గారావు గార్ల సారధ్యంలో ఈ విద్యాసంస్థలు అన్నీ గణనీయమైనటువంటి అభివృద్ధిని సాధిస్తున్నాయి.

## ఆంగ్ల విభాగము యొక్క లక్ష్యాలు

- ఈ ఆధునిక యుగములో ఉన్నటువంటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు క్లిష్టమైన, విశ్లేషణాత్మక, సంభావిత, సమాచార నైపుణ్యాలను నేర్పించటము జరుగుతున్నది. అందువలన విద్యార్థులు భోదన, ప్రచురణ, తర్జుమా, ఎడిటింగ్ మరియు పరిశోధనాది రంగాలలో మెలకువగా రాణించగలుగుతున్నారు.
- సాహిత్యములో ఉన్నటువంటి సారాంశమును అర్థం చేసుకునేలా చేయటం
- సాహిత్యము ద్వారా విద్యార్థులలో వ్యక్తిత్వ వికాసమును పెంచటం.
- సాహిత్య గ్రంథాలు నేర్పినటువంటి విలువలను నిజ జీవితములో అన్వయించుకునేలా చేయటం.
- సాహిత్యంలో ఉన్నటువంటి సౌందర్యాన్ని ఆస్వాదించే లక్షణాన్ని విద్యార్థులలో పెంచటం.
- సమాచార నైపుణ్యాలను విద్యార్థులలో పెంపొందించటం.
- సాహిత్య గ్రంథములద్వారా విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంచటం.
- సమాజంలో తలత్తే బాధలను, ఇబ్బందులను అధిగమించేలా చెయ్యటం.

## దృష్టి (VISION) :

సాహిత్యము ఆహ్లాదాన్ని ఆనందంతో పంచటంతో పాటు మానవత మరియు నైతిక విలువలను బోధిస్తుంది. కాబట్టి సామాజిక మార్పులకు తగ్గట్టుగా విద్యార్థులను ఆరోగ్యకరమైన మంచి విలువలను పంచి ఇచ్చే బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చి దిద్దటం జరుగుతుంది.

## మిషన్ (MISSION) :

జాతి, కుల, మత, భేదాలేమియు లేకుండా బాలిక మరియు బాలురకు మంచి విద్యను అందించటం ద్వారా సమాజంలో ఉన్నటువంటి అవరోధాలను నిర్భయముగా మరియు అంకిత భావంతో ఎదుర్కోవటానికి కావలసిన ధైర్యాన్ని పంచటమే మా ధ్యేయం.

సమాజంలో మార్పులకు అనుగుణంగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వారు సిలబస్‌ను రూపొందించటం జరిగింది. ప్రస్తుతం ఆంగ్ల విభాగము నందు అనుభవజ్ఞులైన అధ్యాపకులు వున్నారు. వారిలో పరిశోధన పట్టాలు **(Ph.D.)** పొందినవారు, పరిశోధనలో నిమగ్నమైన వారు ఉన్నారు. విద్యార్థులందరూ పాఠ్య, సహ పాఠ్య మరియు పాఠ్యేతర అంశాల భోధన ద్వారా ఆదర్శ విద్యార్థులుగా తీర్చిదిద్దబడుతున్నారు. అధ్యాపకుల మార్గదర్శకత్వం మరియు సహకారం వలన విద్యార్థులు విద్యతో పాటు, సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలలో మంచి విజయం సాధించినారు.

# అవకాశాలు

**ఆంగ్ల సాహిత్యం మరియు భాష నేర్చుకునే వారికి ఈ క్రింది అవకాశాలు కల్పించబడతాయి.**

- బోధన చేయటానికి
- ఎం.ఫిల్., పి.హెచ్.డి. చేయుటకు
- సాఫ్ట్ స్కిల్స్ మరియు కమ్యూనికేషన్ స్కిల్స్ ట్రైనర్‌లుగా చేయుటకు
- కార్యదర్శులుగా చేయదానికి
- జర్నలిస్ట్‌లు మరియు ఎడిటర్‌లుగా మరియు న్యూస్ రీడర్స్‌గా చేయదానికి
- ట్రాన్స్‌లేటర్ గా మరియు మెడికల్ ట్రాన్స్‌క్రిప్టర్స్ గా
- ప్రచురణ రంగంలో మరియు క్రియేటివ్ రైటర్స్ గా
- జాతీయ మరియు అంతర్జాతీయ పోటి పరిక్షలకు అర్హులు
- ప్రభుత్వ, ప్రైవేట్ మరియు అన్ని బ్యాంక్ ఉద్యోగాలకు అర్హులు